## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల మంగళవారం 27 ఆగస్టు 2024 పేజీలు : 4 వేల : 2.00


## అమెరికాలోని మసాచుసెట్స్ రాష్ట్రంలో
# వైరస్ భయం...




**మన వార్త** లాక్‌డౌన్ అంటే ఠక్కున కరోనా వైరస్సే గుర్తుకొస్తుంది. ఇప్పుడు అమెరికాలోని మసాచుసెట్స్ రాష్ట్రాన్ని ఒక అరుదైన, ప్రాణాంతక వైరస్ భయం వణికిస్తోంది. ఈస్టర్న్ ఈక్వైన్ ఎన్‌కెఫలైటిస (ట్రిపుల్ ఈ) అనే ఈ వైరస్ బారినపడకుండా ముందు జాగ్రత్తగా అక్కడి 5 పట్టణాల్లో పాక్షిక లాక్‌డౌన్ విధించారు. ఈ వైరస్ దోమ కుట్టడం వల్ల సోకుతుంది. ఇటీవల 80 ఏళ్ల వృద్ధుడు ఈ వైరస్ బారినపడినట్టు గుర్తించడంతో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. ఈ వైరస్ సోకితే మరణాల రేటు 30% వరకు ఉండడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో ముప్పు తీవ్రత ఉందని భావిస్తున్న ఆక్స్‌ఫర్డ్, డగ్లస్, సుటన్, వెబ్‌స్టర్ పట్టణాల్లో సాయంత్రం నుంచి ఉదయం వరకు లాక్‌డౌన్ అమలు చేస్తున్నారు. సాయంత్రం 6 గంటల తర్వాత దోమల బెడద ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఆలోపు బయట పనులు ముగించుకుని ఇళ్లకు చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. పార్కులను, వినోద కేంద్రాలను మూసివేస్తున్నారు. సెప్టెంబరు 30 వరకు ఈ వేళలు పాటించాలని, తర్వాత చలి తీవ్రంగా ఉండే మరో నెలా 15 రోజుల పాటు సాయంత్రం 5 గంటలకల్లా ఇళ్లకు చేరుకోవాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. బోస్టన్‌కు 64 కిలోమీటర్ల దూరంలోని ప్లైమౌత్ పట్టణంలో ఒక గుర్రానికి ఈ వైరస్ సోకినట్టు గుర్తించారు. దాంతో అక్కడ కూడా అధికారులు సాయంత్రం నుంచి ఉదయం వరకు లాక్‌డౌన్ అమలు చేస్తున్నారు. కాగా, దోమల ద్వారా సోకే ఈ వైరస్ మనుషుల్లో ఒకరి నుంచి ఒకరికి వ్యాపించదు. దీనికి వ్యాక్సిన్, నిర్దిష్టమైన చికిత్స లేవని అమెరికాకు చెందిన సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) పేర్కొంది. ఇది సోకిన వారిలో జ్వరం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు, మూర్ఛ వంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొంది. ఒక్కోసారి రోగి కోమాలోకి వెళ్లిపోయే ప్రమాదం కూడా ఉంది. 2020 తర్వాత మసాచుసెట్స్ రాష్ట్రంలో ఈ వైరస్ కేసు నమోదు కావడం ఇదే తొలిసారి. 2019లో 12 మందికి ఈ వైరస్ సోకగా వారిలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.

# అయోధ్యలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**మన వార్త** అయోధ్యలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలకు శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సకల ఏర్పాట్లు చేసింది. ఈ ఏడాదే ప్రారంభమైన ఈ ఆలయంలో తొలిసారిగా రామనవమి జరిగింది. ఇప్పుడు శ్రీకృష్ణ జన్మాష్టమి వైభవంగా జరుగుతోంది. ట్రస్టు సభ్యులు డా అనిల్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ శ్రీకృష్ణాష్టమి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈరోజున బాలరామునికి ఒకటిన్నర క్వింటాళ్ల నైవేద్యాన్ని సమర్పించనున్నామని తెలిపారు. నేడు రోజుంతా భజన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. జన్మాష్టమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకం, అలంకరణ నిర్వహించామన్నారు. సాయంత్రం భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తామన్నారు.

# అంతటా హైడ్రా విస్తరణ...!



**మన వార్త** హైడ్రా చర్యలకు ప్రజామోదం ఉందని, ఈ తరహా చర్యలు రాష్ట్రమంతటా విస్తరిస్తామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ అంతటా చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని చెప్పారు. సోమవారం ఇక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. వాటి వివరాలు సేకరించే పనిలో ప్రభుత్వం ఉందన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఆక్రమణలకు గురైన చెరువుల వివరాలను తమకు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్? పరిధిలో హైడ్రా చేపట్టిన చర్యలను ప్రజలంతా ఆమోదిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల పరిరక్షణ...తెలంగాణ వ్యాప్తంగా చెరువుల పరిరక్షించుకోవాలని ధ్యేయంతో ప్రభుత్వం ఉందని మంత్రి పొన్నం అన్నారు. గతంలో ఎక్కడ చెరువులు ఉన్నాయో స్వచ్ఛంద సంస్థలకు, స్థానికులకు తెలుస్తాయని, ఎవరైనా పోలీసు, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. చెరువుల పరిరక్షణ స్థానికులదేనని అన్నారు. ప్రభుత్వానికి ఎవరి మీద రాజకీయ కక్ష సాధింపు లేదని తేల్చి చెప్పారు. వివరాలు ఇవ్వడంతో ప్రజలు సహకరించాలి. ఎవరికైనా అన్యాయం జరిగిందంటే కోర్టులు ఉన్నాయని, వాటిని ఆశ్రయించ వచ్చునని మంత్రి పొన్నం అన్నారు. చెరువుల, ఎక్కడికక్కడ అక్రమణకు గురయ్యాయో వాటి ఆధారాలు సంబంధిత అధికారులకు ఇవ్వాలని సూచించారు . ప్రజలంతా ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.

# తెలంగాణలో రూట్ మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం




**మన వార్త** గులాబీ నేతలకు కొత్త టెన్షన్ పట్టుకుంది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇప్పుడు రూట్ మార్చడంతో గులాబీ నేతల్లో గుబులు పుట్టిస్తోంది. రోజు రోజుకు హైడ్రా దూకుడు పెంచుతుండటం నేతలను ఆందోళనకు గురిచేస్తోంది. కొంతమంది నేతలు ముందు జాగ్రత్తగా న్యాయస్థానం తలుపు తడుతున్నారు. మరి వీరికి కోర్టుల్లో ఊరట దక్కుతుందా...?తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం దక్కించుకున్న తర్వాత ప్రతిపక్ష పార్టీ నేతలకు రోజుకు ఓ రకంగా టెన్షన్ పట్టుకుంటోంది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ముందుగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వలసలు టెన్షన్ పట్టించాయి. ఇప్పటికే బీఆర్ఎస్‌కు చెందిన పదిమంది శాసనసభ్యులు, పలువురు శాసనమండలి సభ్యులు హస్తం పార్టీలో చేరిపోయారు. బీఆర్ఎస్ పార్టీ శాసనసభా పక్షం విలీనం అవుతుందంటూ రాజకీయంగా జోరుగా ప్రచారం జరిగింది. ప్రస్తుతం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వలసలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. కానీ.. రేవంత్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు గులాబీ నేతల్లో మరింత ఆందోళన రేపుతున్నాయి. తెలంగాణలో రాజకీయం ప్రస్తుతం ఈ వ్యవహారం చుట్టే తిరుగుతోంది. మరి కొంతమందికి నోటీసులు..చెరువులు, కుంటలు వంటి నీటి వనరులను కాపాడేందుకు, అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేందుకు హైడ్రాను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఒక సీనియర్ అధికారి రంగనాథ్‌ను ఇన్చార్జిగా నియమించింది. గత కొన్ని రోజులుగా దూకుడు పెంచిన హైడ్రా భూకబ్జాలపై కొరడా ఝళిపిస్తోంది. ప్రముఖ సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్-కన్వెన్షన్‌తో పాటు 18 ప్రాంతాల్లో 166 కట్టడాలను నేలమట్టం చేసింది. మరి కొంతమందికి నోటీసులు జారీ చేసింది. హైడ్రా టార్గెట్‌లోబీఆర్ఎస్ నేతలు...?బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా కీలక నేతలుగా చలామణి అవుతున్న ఎంతోమంది నేతలు హైడ్రా టార్గెట్‌లో ఉన్నారన్న చర్చ గులాబీ నేతలను ఆందోళనకు గురిచేస్తుంది. జన్వాడ సమీపంలోని ఫామ్‌హౌస్ చుట్టూ వివాదం ముదురుతోంది. ఈ ఫామ్‌హౌస్‌ను హైడ్రా కూల్చేస్తుందన్న ప్రచారంతో ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ప్రదీప్ రెడ్డి- కోర్టును ఆశ్రయించారు. దీంతో అన్ని అనుమతులు పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని హైకోర్టు హైడ్రాకు సూచించింది.

# బద్దలైన డ్యాం.. వందలాదిమంది గల్లంతు...



**మన వార్త** సూడాన్ దేశంలో ఓ డ్యాం తెగిపోయి వందల మంది అదృశ్యమయ్యారు. తూర్పు సూడాన్ లోని రెడ్ సీ రాష్ట్రంలో గత కొన్ని వారాలుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల వల్ల అన్ని ప్రాంతాల్లో వరద బీభత్సాన్ని సృష్టించింది. వరదల ధాటికి తట్టుకోలేక అర్బాత్ డ్యామ్ ఒక్కసారిగా కొట్టుకుపోయింది. దీంతో చుట్టుపక్కల ప్రాంతాలను భారీగా నీరు ముంచెత్తింది. సుమారు నలుగురు మరణించారని, 60 మంది వరకు గల్లంతయ్యారని అధికారులు తెలిపినప్పటికీ.. అక్కడి స్థానిక మీడియా కథనాల ప్రకారం డ్యాం కొట్టుకు పోవడం వల్ల వందల మంది మరణించారని, మరికొన్ని వందల మంది గల్లంతయ్యారని వెల్లడించింది. ఈ ఘటనలో అధిక మొత్తంలోనే ఆస్తి, ప్రాణ నష్టం ఉండవచ్చని నీటి పారుదల అధికారులు పేర్కొన్నారు


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## తెలంగాణలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...



మన వార్త శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రజలంతా దేవాయలయాలకెళ్లి దేవుడ్ని సందర్శించుకుంటున్నారు. తమ తమ భక్తిని వాట్సప్ స్టేటస్‌ల ద్వారా లేదా ట్విట్టర్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఫొటోల ద్వారా తెలియపరుస్తున్నారు. ఈ క్రమంలో ప్రముఖ రాజకీయ నాయకులు, సినీ సెలబ్రిటీలు కూడా స్పెషల్ గా తెలుగు ప్రజలందరికీ సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర రావాణా, బీసీ సంక్షేమ శాఖ పొన్న ప్రభాకర్ శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా హైదరాబాదులోని బంజారాహిల్స్ లోని రోడ్డు నంబర్ 12 లోని ఎన్బీటీనగర్‌లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి స్వయంభు క్షేత్రంలోని శ్రీ కృష్ణ ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. నరసింహా స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం స్వామివారిని దర్శించుకున్న ఫొటోలు ట్విట్టర్ వేదికన పంచుకున్నారు. 'స్థితప్రజ్ఞత, కర్తవ్య నిష్ఠ, ధర్మ పరిరక్షణ, ప్రేమమయ, ఉత్సవభరిత జీవనం.. ఆచరణలో పాటించి, బోధించిన గీతాచార్యుడు.. మానవుడిలోని దైవత్వాన్ని ప్రకటింపచేసిన జగద్గురువు శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరికీ శుభాకాంక్షలు..!' అని రానుకొచ్చారు.

# మదర్ థెరిసా 114 వ జయంతి వేడుకలు



**జహీరాబాద్, ఆగస్టు 26 (మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మానవతా వాది, పేద ప్రజల పెన్నిధి నోబెల్ శాంతి, భారతరత్న కీర్తి పురస్కారం అందుకున్న దయామయి మదర్ థెరిస్సా 114 వ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా మదర్ తెరిస్సా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ మాట్లాడుతూ తన సేవ కార్యక్రమాల ద్వారా ఎందరో అబాగ్యుల జీవితాలకు వెలుగును ప్రసాదించిన మాతృమూర్తి మదర్ థెరిస్సా అని కొనియాడారు. తాను చేసిన అనేక సేవ కార్యక్రమాలు ఈనాటికి స్పూర్తిదాయకమని తెలిపారు. నమ్మకున్న సేవకొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏమ్మార్పియిస్‌హొ నాయకులు జైరాజ్, జనార్దన్, కిట్టు, శ్యామ్ సుందర్, మోహన్, అజయ్,జాకబ్ పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా పారాయణకు ఆహ్వానం




**వేములవాడ ఆగస్టు 26 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ పట్టణంలోని రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ దేవాలయమైన భీమేశ్వరాలయంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం రేపటి మంగళవారం 50 వ వారం సందర్భంగా 51 సార్లు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహిస్తున్న సందర్భంగా సమస్త భక్తులకు పట్టణ ప్రజలకు అందరికీ హిందూ ఉత్సవ సమితి సభ్యులు ఆహ్వానాన్ని తెలియజేశారు మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని కావున భక్తులందరూ భీమేశ్వరాలయానికి చేరుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని కోరారు కార్యక్రమానంతరం తీర్థ ప్రసాద వితరణ కలదని సభ్యులు తెలిపారు

# వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం..



**-శాంతియుత వాతావరణం లో ప్రతి ఒక్కరూ పండగను జరుపుకోవాలి....**

**వేములవాడ, ఆగస్టు 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి,నిర్వాహకులతో వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణం లో వినాయక పండుగను జరుపుకోవాలని , ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఎవరైనా పోలీసుల సూచనలను ఉల్లంఘించినచో వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి



**మంచిర్యాల్ ఆగస్టు 26 (మన వార్త ప్రతినిధి)**

మందమర్రి పట్టణంలోని రాజీవ్ నగర్ కి చెందిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి సొన్నాయిల చిన్నయ్య పోషం , వయసు. 70 సం. కులం: మంగలి , అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా తాగుడుకు బానిస అయ్యాడు, అదేవిధంగా తన ఇద్దరు కొడుకులకు ఎలాంటి పనులు లేక తన కుటుంబం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నదని, నిన్న అనగా తేదీ 25/ 8 /2024 రోజున సాయంత్రం పూట మద్యం తాగి ఇంట్లో తన భార్యతో గొడవపడి తన పడకగదిలో చున్నితో ఉరి వేసుకున్నాడు, గమనించిన తన భార్య మరి కుటుంబ సభ్యులు వెంటనే అతడిని కిందికి దించి స్థానికుల సహాయంతో 108 అంబులెన్స్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోగా, అక్కడ విధులలో ఉన్న డాక్టర్ పరిశీలించి సోన్నాయిల చిన్నయ్య చనిపోయినట్టు నిర్ధారించినారు. ఇట్టి విషయంపై మృతుని పెద్ద కొడుకు ఆయన సొన్నాయిల రమేష్ వయసు 46 సంవత్సరాలు అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# పాల్వంచలో మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 26 (మన వార్తా ప్రతిదీ )**

పాల్వంచలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సరఫరాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి డీసీఎంఎస్. చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. సోమవారం పాల్వంచలోని జెన్కో కాలనీ ఎదురుగా భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పొంగులేటి కి స్వాగతం పలికారు ఈ సందర్భంగా కొత్తవాలా ఆయనకు శాలువా బొకేలతో సత్కరించారు అనంతరం వాహన ర్యాలీతో ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు బరపటి వాసుదేవరావు ఎర్రం శెట్టి ముత్తయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండెం వెంకన్న కాంగ్రెస్ నాయకులు జాలే జానకి రెడ్డి వై వెంకటేశ్వర్లు బాలినేని నాగేశ్వరావు కాపర్తి వెంకటాచారి చింతా నాగరాజు సొసైటీ డైరెక్టర్ చౌడగాని పాపారావు అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి కందుకూరి రాము చాంద్ పాషా పులి సత్యనారాయణ పైడిపల్లి మహేష్ ఓలపల్లి రాంబాబు పాబోలు నాగేశ్వరావు మాజీ సర్పంచ్ బానోత్ అనిత బానోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ




**మహబూబ్ నగర్. ఆగస్టు 26. మన (వార్త ప్రతినిధి )**

సోమవారం జిల్లా పోలిసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసారు, ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ .వచ్చే నెలలో వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల ప్రతిష్టాపన మరియు నిమజ్జన సందర్భంగా ప్రతి గ్రామము నందు శాంతి కమిటీ సమావేశాలు జరిపించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో విగ్రహాల ప్రతిష్ట అయిన రోజునుండి నవరాత్రుల సమయంలో అలాగే నిమజ్జనం సందర్భంగా ప్రతిరోజూ పోలీసు నిఘా పెంచాలని అన్నారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24 7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.

# జడ్చర్ల లోని శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. ఆగస్టు 26 (మన వార్త ప్రతినిధి) .**

దేవాలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలిపారు. శ్రావణమాస మహోత్సవాలు పురస్కరించుకొని జడ్చర్ల కేంద్రంలో గుట్టపై కొలువుతీరిన శ్రీశ్రీశ్రీ శ్రీ రంగనాయక స్వామి దేవాలయాన్ని నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. శ్రీ రంగనాయక స్వామి దేవాలయానికి కొన్ని ఏళ్ళ చరిత్ర ఉంది.ఈ దేవాలయానికి అన్ని సౌకర్యాలను కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని తెలిపారు.ఈ పురాతన దేవాలయాలను అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత.రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి దేవాలయ అభివృద్ధి పనులకు నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు.అలాగే జడ్చర్ల నియోజకవర్గంలోని ఊర్కొండ ఆంజనేయస్వామి దేవాలయాన్ని మరియు గంగాపూర్ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయాలను అభివృద్ధి చేస్తామని అన్నారు.తొందర్లోనే ఒక మంచి కమిటీని ఏర్పాటు చేసి ఆ యొక్క కమిటీ ద్వారా దేవాలయ అభివృద్ధి కి కృషి చేస్తామని అన్నారు.

# బీసీనేత జక్కని సంజయ్ కుమార్ అరెస్ట్



**-జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షుడు బొంగోని అభిలాష్...**

**శంకరపట్నం,ఆగస్టు 26(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

బీసీ నేత జక్కని సంజయ్ కుమార్ అరెస్ట్ అప్రజస్వామికం అని బీసీ సంఘం మండల అధ్యక్షుడు బొంగోని అభిలాష్ అన్నారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ హైదరాబాద్ లోని వారి కేంద్ర కార్యాలయంలో కులగనన స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సందర్భంలో దీక్షను పోలీసులచేత భగ్నం చేయడాన్ని బీసీ సంఘం తరఫున ఖండిస్తున్నామన్నారు.వారికి యావత్ బిసి సమాజం తరఫున పూర్తి సంఘీభావం తెలుపుతూ.రెండవ రోజు వారు తమ దీక్షను కొనసాగిస్తున్న సమయంలో వారి ఆరోగ్య పరిస్థితి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తపరుస్తూ ప్రభుత్వం వెంటనే ప్రకటన విడుదల చేయాలని,కులగనను వెంటనే ప్రారంభించాలన్నారు. లేనియెడల రాబోయే రోజుల్లో వారికి సంఘీభావంగా మండల కేంద్రంలో కూడా రిలే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు.

# కన్నుల విందు కూచిపూడి నృత్యం




**-కూచిపూడి ఆర్ట్ అకాడమీ బీరంగూడ విద్యార్థుల ప్రదర్శన**

**అమీన్పూర్: ఆగస్టు 26( మన వార్త ప్రతినిధి)**

78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా సుమన్ ఆర్ట్ థియేటర్స్ ఈవెంట్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వావిద్యాలయం ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన కూచిపూడి నాట్యాచార్యులు అంజయ్య గౌడ్ నిర్వహిస్తున్న శృతిలయ కూచిపూడి ఆర్ట్ అకాడమీకి చెందిన పలువురు విద్యార్థుల కూచిపూడి బృంద నృత్య ప్రదర్శన, కూచిపూడి ఏక నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.ఆద్యంతం కన్నుల పండుగగా సాగిన నృత్య ప్రదర్శనలు కూచిపూడి అభిమానుల కరతాళ ధ్వనులతో ఆడిటోరియం మారు మ్రోగింది.అనంతరం ఈవెంట్ మేనేజ్‌మెంటు వారు నాట్యాచార్యులు అంజయ్య గౌడును ఘనంగా సత్కరించి శిష్య బృందానికి ప్రశంసాపత్రంతో పాటు జ్ఞాపికలు అందజేశారు.

# శ్రీ సరస్వతి శిశుమందిర్ లో కృష్ణాష్టమి వేడుకలు..



**జమ్మికుంట, ఆగస్టు 26( మన వార్త ప్రతినిధి):**

శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.జమ్మికుంట పురవీధులలో ప్రదర్శన నిర్వహించారు.కృష్ణుడు గోపిక వేషాధారణంతో పిల్లలు సందడి చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆట పాటలతో ఆలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.మన సంస్కృతి సంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేసేందుకే పాఠశాలలో కృష్ణాష్టమి,బోనాల వేడుకలు, బతుకమ్మ ఉత్సవాలు తదితర తెలంగాణ ప్రత్యేక పర్వదినాలను జరుపుతున్నామని,విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలు పండుగల విశిష్టత తెలియాల్సిన అవసరం ఉందని కృష్ణాష్టమి పండుగ విశిష్టత గురించి డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు గుడికందులు సుదర్శన్,పాఠశాల సమితి అధ్యక్షులు ఆవాల రాజి రెడ్డి, కార్యదర్శి ఆకుల రాజేందర్,ప్రబంధకారిణి అధ్యక్షులుశీలం శ్రీనివాస్, కార్యదర్శి దాసరి రవీందర్, సభ్యులు బాదం రమేష్, రావికంటి నీలకంఠం, కేతిపల్లి మాధవ రెడ్డి, ఆచార్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా...



**శంకరపట్నం,ఆగస్టు 26(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శ్రీ అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విన్నర్ పబ్లికేషన్స్ వారి సహకారంతో నిర్మల్ జిల్లాలో దీక్ష జూనియర్ కాలేజ్ లో మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. నిర్మల్,ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు జనగాం శ్రీనివాస్ అన్నారు.ఈ జాబ్ మేళాలో 56 కంపెనీలు పాల్గొన్నాయనీ,1500 మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశం లభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెలక్ట్ అయిన వారికి అపాయింట్మెంట్ లెటర్ కూడా ఇవ్వడం జరిగిందని త్వరలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కూడా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు జనగాం శ్రీనివాస్,సిద్ధా రామ్మూర్తి,తేలు శ్రీనివాస్,కనపర్తి విగ్నేష్,మసీద్ రాజేందర్,బండారి వీరబాబు, సభ్యులు సాగర్,శ్రీనివాస్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదము అంచున ప్రయాణం...



**వేములవాడ ఆగస్టు 26 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా నుండి కోరుట్ల బస్టాండ్ రోడ్డు వైపు నిత్యం వేలాది వాహనదారులు ప్రయాణిస్తుంటారు. నిత్యం వెళ్లే రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారుల అవస్థలు వర్ణాతీతంగా తయారైంది.మా సమస్యలు అధికారులకు పట్టవా అని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి రోడ్డుపై ప్రమాదాలు ఏర్పడి అవకాశం ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాన పడితే ఈ రోడ్డుపై ఉన్న గుంతలోకి నీరు చేరి చెరువులా తలపిస్తుంది. ఇలాంటి గుంతలు ఏర్పడ్డ రోడ్డును మరమ్మత్తు చేసి వాహనదారులకు ఇబ్బంది కాకుండా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఉదయం ఈ రోడ్డు వెంబడి నుంచి స్కూల్ వాహనాలు కూడా వెళ్తుంటాయి. కానీ అధికారులు ప్రమాదాలు సంభవిస్తే కానీ స్పందించేటట్టు లేరు. ఎటువంటి ప్రమాదాలు సంభవించక ముందే అధికారులు స్పందించి ఈ రోడ్డు మరమ్మత్తులు చేయాలని వాహనదాలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## లిటిల్ స్టార్ గ్రామర్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు



**లక్షెట్టిపేట , ఆగస్టు 26 (మనవార్త రిపోర్టర్ మధుచారి)** పట్టణంలోని లిటిల్ స్టార్ గ్రామర్ లో శ్రీ కృష్ణ అష్టమి వేడుకలు పాఠశాల ఆవరణలో సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థినిలు గోపికలుగా,విద్యార్థులు శ్రీ కృష్ణగా వేషధారణ లో రావడం జరిగింది.కృష్ణుని వేషధారణ లో వున్న విద్యార్థులు ఉట్టీ కోట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ సంతపురి కిషోర్ కుమార్ మాట్లాడుతూ వేణు మాధవుడు లోకానికి గురువు. గీతను బోధించి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికీ దారి చూపాడు. చిన్నతనంలో కన్నయ్య అల్లరి పిల్లాడుగా.. తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని వివరించాడు. వెన్న దొంగగా మారి గోపికలతో పాటు అందరి మనసులను దోచుకున్నాడు. అంతేకాదు గోప బాలకుడిగా, సోదరునిగా, అసురసంహారిగా, ధర్మ సంరక్షకుడిగా ఎన్నో పాత్రలు పోషించాడు. కన్నయ్య ఎన్ని పాత్రలు పోషించినా అంతా లోక కళ్యాణం కోసమే. అందుకే కన్నయ్యను అందరు బాగా ఇష్టపడతారు. అందుకే కృష్ణాష్టమి వస్తోందంటే చాలు.. దేశవ్యాప్తంగా సందడి నెలకొంటుంది. ఈ పవిత్రమైన రోజున చిన్నారులను కన్నయ్య రూపంలో అలంకరించి పూజిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించిన వారికి కోరిన కోరికలన్నీ నెరవేరుతాయని నమ్ముతారు. కనుల విందుగా జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మినుములు శ్రీనివాస్, మొహమ్మద్ హమీద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పోషకులు పాల్గొన్నారు.

## బ్రేక్ దర్శన టికెట్లను పరిశీలిస్తున్న వినోద్ రెడ్డి...




**వేములవాడ ఆగస్టు 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో బ్రేక్ దర్శనాన్ని భక్తులు సద్వినియోగంచేసుకుంటున్నారు.శ్రావణమాస సోమవారం భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఈవో వినోద్ రెడ్డి క్షేత్రస్థాయిలో బ్రేక్ దర్శనం టికెట్లను పరిశీలిస్తున్నారు.భక్తులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆలయం భక్తులతో రద్దీగా మారింది.

## విష జ్వరాలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జలగం యువసేన డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 26 (మన వార్త ప్రతినిధి)**
విష జ్వరాలతోలిగిరిజన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం అతలాకుతలం అవుతోంది.ఈ అసమర్థ పాలకులకు చీమ కుట్టినట్లయినా లేదుఇప్పటికైనా జిల్లా వైద్య ముఖ్య యంత్రా జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా వ్యాప్తంగా హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి పేదలకు ఉచితంగా రక్త పరీక్షలు మరియు మెరుగైన వైద్యము మందులు సరఫరా చేయాలి.జలగం యువసేన నుంచి డిమాండ్ చేస్తున్న.

## బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**వేములవాడ ఆగస్టు 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ప్రముఖ ప్రఖ్యాతి గాంచిన ప్రపంచ గుర్తింపు పొందిన ఆధ్యాత్మిక సేవ సంస్థ బ్రహ్మ కుమారీస్ వేములవాడ బ్రాంచ్ లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో భాగముగా వేములవాడ సెంటర్ ఇంచార్జ్ రమ దేవి అక్కయ్య శ్రీకృష్ణాష్టమి పండుగ గురించి కృష్ణాష్టమి యొక్క ఆధ్యాత్మిక రహస్యం లను వివరించారు అనంతరం చిన్నారుల కృష్ణుని, రాధా వేష ధారణలో ఉట్టి కార్యక్రమం ను నిర్వహించారు అలాగే చిన్నారులు కృష్ణుడి గీతల పై నృత్యలతో అందర్నీ అలరించారు ఈ కార్యక్రమం లో బ్రహ్మకుమారి అక్కయ్యలు రమాదేవి అక్కయ్య , నళిని అక్కయ్య , బ్రహ్మ కుమారి, కుమారులు పాల్గొన్నారు

## లక్షెట్టిపేట శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**లక్షెట్టిపేట, ఆగస్టు 26, ( మనవార్త రిపోర్టర్ మధు చారి)**శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలతో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలు అలరించాయి. అనంతరం విద్యార్థుల కేరింతల నడుమ ఉట్టి కొట్టే కార్యక్రమం జరిగింది. కృష్ణుడు, గోపికల వేషధారణతో హాజరైన విద్యార్థుల మధ్య కృష్ణాష్టమి వేడుకలను కోలాహలంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి చింత అశోక్ కుమార్ గారు,ఉపాధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు గారు, సలహా సమితి ఏంబడి రామన్న గారు, అలాగే పోషకులు, పాఠశాల ప్రధానాచార్యులు లావణ్య గారు, ఆచార్యులు మరియు విద్యార్థులు పాల్గోన్నారు.

# గీత మందిర్ లో శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు....



**వేములవాడ ఆగస్టు 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ వీధిలో గల గీతా మందిరిలో సోమవారం రోజున శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని సిద్ధంశెట్టి వేణు, మంచాల కాశీనాథ%శీ%, సిద్ధంశెట్టి రాజేశం, పాత విశ్వేశ్వ%శీ% మరియు మంచాల మహేష్ తెలిపారు.వీరి ఆధ్వర్యంలోఉదయం నుంచి శ్రీకృష్ణునికి అభిషేకాలు మరియు పూజా కార్యక్రమాలు . అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించామని తెలిపారు నిర్వాహకులు సిద్ధం శెట్టి వేణు మాట్లాడుతూ. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన దాతలుకు మరియు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వార్డ్ కౌన్సిలర్ నరాల శేఖర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్, పట్టణ అధ్యక్షులు రేణి కింది అశోక్, మాజీ అధ్యక్షులు బుస్స దశరథం, తాటికొండ రాంబాబు, తాటికొండ పవన్,కట్కం జనార్ధన్,నరాల శ్రీనివాస్, కొత్త అనిల్, అభ్యుదయ సంఘాల అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్, తనుగుల కిషన్, దైత సతీష్,మద్ది సత్యనారాయణ, ఉప్పలంచ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




**గంభీరావుపేటఆగస్టు 26మన వార్త ప్రతినిధి**
మండల కేంద్రంలో ఆక్స్ఫర్డ్ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం లో కృష్ణాష్టమి వేడుకలను సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నారుల వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు గోపి కృష్ణ వేషధారణలో వచ్చి అలరించారు అంతేకాకుండా కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి, తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కూలీలకు ఆర్థిక సహాయ,భీమా పథకాలను అమలు చేయండి




**-డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్**

**హన్మకొండ ఆగస్టు26(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 12వేలు ఆర్థిక సహాయ,భీమా పథకాలను వెంటనే అమలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం హనుమకొండ లోని పబ్లిక్ గార్డెన్‌లో కూలీలకు భీమా పథకాన్ని,ఆర్థిక సహాయ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వేంటనే ప్రారంభించాలని డిబిఎఫ్ అధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిపెస్టోలో భూమి లేని రైతులకు,కూలీలకు రైతు భీమా పథకాన్ని కూలీలకు అమలు చేస్తామని ఇచ్చిన హామీని వేంటనే అమలు చేయాలని కోరారు.అదేవిధంగా కూలీలకు సంవత్సరానికి 12వేలు ఆర్థిక సహాయ పథకానికి బడ్జెట్ల లో నిధులు కేటాయించినప్పటికి పథకం అమలులో కాలయాపన ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్, విసికే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర శ్రీనివాస్, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా కార్యదర్శి మేకల అనిత,బౌతు రాధ,నాయకులు బట్టి చెన్నయ్య,మచ్చ దేవేందర్,రాజా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని..



**-కృష్ణుడికి పూజలు చేసి,మొదటి ఉట్టి కొట్టిన ఎమ్మెల్యే...**

**హనుమకొండ ఆగస్టు26(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** 61వ డివిజన్ ఫాతిమా నగర్ (నాన్య తండా )లో నిర్వహించిన శ్రీకృష్ణష్టమి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు లిశ్రీ నాయిని రాజేందర్ రెడ్డి భగవాన్ శ్రీ కృష్ణ పరమాత్ముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేడుకల్లో మొదటి ఉట్టికొట్టి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి అనగానే ప్రతి ఇంట్లో గోపికమ్మలు, చిన్ని కృష్ణులువేశాధారణతో తల్లితండ్రులు ఎంతో సంబరపడుతారని అన్నారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాలను పాటించాలని గుర్తు చేశారు. భగవాన్ శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీతలో చెప్పిన ప్రతి అంశాన్ని ఆచరణలో నడుపుతూ,రాబోయే తరానికి స్పూర్తిదాయకంగా ఉండాలని కోరారు. శ్రీకృష్ణుడి చల్లని చూపు ప్రజలందరికీ ఉండాలని, రాష్ట్ర ప్రజలందరికి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు యువకులు యువకులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి...



**-నిర్మలాదేవి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**జమ్మికుంట, ఆగష్టు26( మన వార్త ప్రతినిధి )**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ బీజేపీ అధ్యక్షుడు జీడి మల్లేష్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యశాల జమ్మికుంటలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన మహిళా మొర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మల దేవి మాట్లాడుతూ ప్రతి ఆరు సంవత్సరలకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని, సభ్యత్వ నమోదు చేయడం కార్యకర్త తన హక్కు భావించాలని తెలియజేశారు. ఇప్పుడు సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ఆరు సంవత్సరాల వరకు మళ్లీ సభ్యత్వం తీసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని కావున ప్రతి కార్యకర్త ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున సభ్యత్వం చేయించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను తెలియజేస్తూ ప్రతి పోలింగ్ బూత్ లో 200 పైచిలుకు సభ్యత్వాలు అయ్యే విధంగా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పరిపాలన పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని, మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి వచ్చిన ఓట్లు, సీట్లు దానికి నిదర్శమని గుర్తు చేశారు. 11 కోట్ల పైచిలుకు సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి ఉన్నదని, గతంలో కంటే ఎక్కువ సభ్యత్వం నమోదు చేయాలని కార్యకర్తలకు సంపత్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలాదేవి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్,పల్లపు రవి, ఠాగూర్ రాజేష్ ,కైలాస కోటి గణేష్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, తూడి రవిచందర్ రెడ్డి, కొమ్ము అశోక్, మోడం రాజు, బల్సుకూరి రాజేష్, ఠాగూర్ రాకేష్, గిరవేణి విజేందర్, గండికోట సమ్మయ్య, కొండ్లె నాగేష్, ఊడుగుల రవికుమార్, బూరుగుపల్లి రాము, ఉడుగుల రవికుమార్, ఎండి హబీబ్, ఉడుగుల మహేందర్, పొనగంటి రవీందర్, ముకుందం సుధాకర్, బచ్చు శివకుమార్, అప్పాల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, ఎర్ర వెంకటేష్, కన్నబోయిన బద్రి, నాగపురి విజయ్, యాంసాని సమ్మయ్య, తాళ్ల పెల్లి తిరుపతి, దార కృష్ణ, కేశ స్వరూప, కనుమల్ల లక్ష్మి, శ్రీవర్తి అఖిల్, బిమానదుని రోషన్, ఏ .సృజన- రామస్వామి, సిరియాల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి హైడ్రా దెబ్బకు ఉక్కిరి బిక్కిరి అవుతున్న కబ్జా కోర్లు



**హసన్ పర్తి ఆగస్టు26(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** 65వ డివిజన్ ఎల్లాపూర్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రేనుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ మాట్లాడుతూ25తారీకు నాడు పత్రికల్లో తెలిపిన విధంగా ప్రభుత్వ భూములు ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో కబ్జా గురైతున్నాయి వీటిని కాపాడుదాం అన్న ఆ మాటకు పేదలు కబ్జా గురైన వ్యక్తులు సంతోషిస్తున్నారు ఎందుకంటే మా భూములు ఎక్కడికి పోవు అనే భరోసా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభినందనలు తెలియచేస్తూ అదే సమయంలో 09/01/24. హైదరాబాద్ ప్రజావాణి ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వ భూములు పరిరక్షణ రక్షించాలని వాటికి సంబంధించిన వివరాలు ఇవ్వడం జరిగింది ఎల్లాపూర్ గ్రామపంచాయతీలో గల చేపల బావి మరియు గ్రామపంచాయతీ అంగడి స్థలం సర్వే నంబర్ 316. లోగల 4 ఎకరాల20 గుంటల భూమిని కబ్జాదారులు సదను చేశారు వారిపై చర్యలు లేవు.246/1 లో గల12 ఎకరాల 13 గుంటల భూమిలో చేపల ఉత్పత్తి కేంద్రం 1973లో అప్పుడు ఉన్నటువంటి . శ్రీ సుబ్రహ్మణ్యం గారి ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ మంత్రి ఈ చేపల ఉత్పత్తి కేంద్రాన్ని మరియు ఇందిరా కాలనీ లను ప్రారంభించారు వీటికి సంబంధించిన గోదాము. కలిగిరి బంగాళాను కబ్జాదారులు కూల్చి వేసినప్పుడు మేము సంఘము నుండి ఈ రెండు సర్వే నంబర్లు పై ప్రజావాణిలో పిర్యాదు తెలపడం జరిగింది వీటిపై ఇంతవరకు ఎమ్మార్వో, ఆర్డీవో,కలెక్టర్.

## మల్లికాంబ మనో వికాస కేంద్రంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ డా.కడియం కావ్య...



**హనుమకొండ ఆగస్టు26(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** బాల సముద్రంలోని మల్లికాంబ మనో వికాస కేంద్రంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ.మల్లికాంబ మనో వికాస కేంద్రంలోని చిన్నారులతో కలసి కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా, కష్టసుఖాలను సమభావం తో స్వీకరిస్తూ, అమూల్యమైన ఈ జీవితాన్ని పండుగగా మలుచుకోవాలనే సందేశాన్ని శ్రీకృష్ణ పరమాత్ముని జీవితం మనకు అందిస్తుందని తెలిపారు. ద్వాపర యుగం లో జన్మించిన శ్రీకృష్ణుని మహోన్నత వ్యక్తిత్వం, జీవన విధానం నేటికలియుగం లోనూ మనకు గొప్ప ప్రేరణనిస్తాయని తెలిపారు. శ్రీకృష్ణుడు ప్రవచించిన గీత కేవలం ఆధ్యాత్మిక బోధనలకు మాత్రమే పరిమితం కాదనీ, అదొక విజ్ఞాన భాండాగారమని పేర్కొన్నారు. అనంతరం కృష్ణుని, గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులకు ఎంపీ డా.కడియం కావ్య మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ప్రో. పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు త్రాగి యువకుని ఆత్మహత్య...



**జమ్మికుంట, ఆగష్టు26( మన వార్త ప్రతినిధి)**

గన్నుకుల గ్రామానికి చెందిన కాగిత సందీప్ తండ్రి సంపత్ 20 సంవత్సరాలు, గొల్ల గన్నుకుల మోడల్ స్కూల్లో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. గత కొద్ది రోజులుగా సందీప్ మానసిక స్థితి సరిగా లేక కడుపులో నొప్పి వస్తూ కాలేజీకి వెళ్లడం లేదని, నిన్న తేదీ25.08.2024 రోజునాడు ఉదయం 8 గంటలకు కడుపులో విపరీతంగా నొప్పి వస్తుందని చెప్పగా సందీప్ తల్లిదండ్రులు చికిత్స గురించి జమ్మికుంటలోని విజయసాయి ఆసుపత్రికి తీసుకొని పోగా గడ్డి మందు త్రాగినాడని, చికిత్స ప్రారంభించగా చికిత్స పొందుతూనే నిన్ననే సాయంత్రం ఐదు గంటలకు సందీప్ మరణించినాడని, సందీప్ కడుపునొప్పి బాధ భరించలేక గడ్డి మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తండ్రి సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన అయినది.

## సీఎమ్మార్ఎఫ్ నిధుల్లో గోల్మాల్ పై అధికారుల ఫోకస్...




**జమ్మికుంట, ఆగష్టు26( మన వార్త ప్రతినిధి )**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో భాగంగా ముఖ్యమంత్రి సహాయనిధి అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఆరో గ్యశాఖ మాజీ మంత్రి హరీష్ రావు పేషీలో పని చేసిన ఆయన వ్యక్తిగత సహాయకుడు సీఎంఆర్ఎఫ్ బినామీ పేర్లతో అప్పట్లో వెలుగు చూసిన విషయం తెలిసిందే. దీనిపై ఇటీవల ప్రస్తుత ప్రభుత్వం ఆదేశించింది. ఇదిలా ఉంటే వివిధ జిల్లాల్లో ఈ పథకాన్ని వక్రమార్గం పట్టించి నట్లు పలు పత్రికల్లో సోమవారం ప్రచురితమయ్యాయి. ఇందులో భాగంగా చికిత్స పొందకుండా నకిలీ బిల్లులు సృష్టించి సీఎంఆర్ఎఫ్ నిధులు సీఐడీ అధికారులు కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని సప్తగిరి హాస్పటల్పై కేసు నమోదు చేశారు. కాగా, ఇదే విషయంపై ఏడాది కింద సీఐడీ అధికారులు పట్టణంలోని సప్తగిరి ఆస్పత్రిలో విచారణ చేపట్టారు. సీఎంఆర్కు సంబంధించిన పలు పత్రాలను తీసుకొచ్చి ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడినట్టు సమాచారం నెల కొన్నది. అయితే ఆస్పత్రిలో రెండు సీఎంఆర్ఎఫ్ పత్రాలకు సంబంధించి విచారణ జరిపినట్లు తెలియవచ్చింది. ఆ రెండు పత్రాలు కూడా ఫేక్ అని అయ్యింది. ఇదే ఆస్పత్రిలో గతంలో సూపర్ వైజర్ పని చేసిన సంతోష్ అనే వ్యక్తిప్రమేయం ఉన్నట్లు ఆస్పత్రి యాజమాన్యం సీఐడీ అధికా రులకు వెల్లడించినట్టు తెలిసింది. సీఐడీ అధికారులు విచారణ జరిపి ఏడాది గడిచిన అనంతరం సప్తగిరి హాస్పటల్పై కేసు నమోదు కావడంతో ఈ ప్రాంతంలో హాట్ టాపిక్ గా మారింది. హాస్పిటల్పై కేసు నమోదైన విషయం స్థానిక మీడియా ప్రతినిధులకు సమాచారం తెల వడంతో మీడియా ప్రతినిధులు ఆస్పత్రికి వెళ్లి యాజమాన్యం ద్వారా పలు విషయాలు తెలుసుకున్నారు. కాగా ఈ విషయంపై ఆస్పత్రి వైద్యుడు వంశీకృష్ణను వివరణ కోరగా.. ఆసుపత్రిపై కేసు నమోదైన విషయం తనకు తెలియదని, సీఐడీ అధికారుల నుంచి ఎలాంటి నోటీసులు అందలేదని తెలిపారు. గతంలో ఆస్పత్రిలో సూపర్ వైజర్ గా పని చేసిన సంతోష్ అనే వ్యక్తి ఫోర్టరీ సంతకాలు చేసి ఆయనకు నచ్చిన వారికి సీఎంఆర్ పేపర్లు అందించాడని వెల్లడించారు. ఏడాది కిందటే సీఐడీ అధి కారులు విచారణ చేసిన సందర్భంలో ఫేక్ పత్రాలు అని నిర్ధారించినట్టు చెప్పారు.

## యోగ సాధన శిక్షణ కేంద్రంలో నేత్రదాన పక్షోత్సవాలు...



**జమ్మికుంట, ఆగష్టు26( మన వార్త ప్రతినిధి )**

కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో ఆగష్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు జరుగబోయే జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మరియు యోగా గురువు అయిన యం.నరహరి ఆధ్వర్యంలో పట్టణంలోని నిత్య యోగ సాధన సెంటర్లో శిక్షణ పొందుతున్న వారికి నేత్ర,అవయువ, శరీర దానాలపై అవగాహన కల్పించారు.నేత్రదానం అంటే మొత్తం నేత్రాలను పూర్తిగా తీయడం కాదని ,కన్ను పైన ఉన్న పల్చని "కార్నియా " అనే పొర మాత్రమేనని, మరణించిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించకుండా ఇంటి వద్దనే తీసుకోవడం జరుగుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్నియా మార్పిడి కోసం సుమారు 15 లక్షలకు పైగా అంధులు వేచి ఉన్నారు కాబట్టి, మానవతా దృక్పథంతో ఆలోచించి నేత్రదానం చేసి మానవ జన్మను చరితార్థం చేసుకోవాలని కోరారు.ఈ అవగాహన పొందిన యోగా శిష్యులు సానుకూలంగా స్పందించారు.